# ఇదీ సంగతి! - రవి&మధు




కారిడార్లో కొచ్చిన పియ్యే సుందరం తల గోక్కున్నాడు. సుందరం సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారి దగ్గర పియ్యే నెహ్రూ జయంతి ఉత్సవాల ఏర్పాటు గురించి సమావేశం అంతా బాగానే జరిగింది. చివర్లోనే, ఆ ఎడ్యుకేషన్ లేదూ, అయన చేసిందే ఇదంతా మీటింగులో ఇంప్రెషన్ కోసం ఏదో వాగడమూ అది సెక్రట రీల తలకు చుట్టుకోవడమూ, మరేమీ లేదు.

నెహ్రూగారు శాంతి దూత కదా! అయన అవలంబించిన విధానాలు అయితేనేం అయ న వెన్నలాటి మనసైతేనేం, అఖరికి అయన ధరించిన దుస్తులు కూడా అతనిలో శాంతి కాముకత్వానికినిదర్శనాలు. సౌమ్యతకు ప్రతి రూపాలు. అంతటి మహనీయుడు జవహర్ లాల్ నెహ్రూ నూట పదహారవ జయంతి ఉత్సవం రోజున అతని కెంతో ఇష్టమైన బాలల కు నూట పదహారు గులాబీలు అందించడమే కాక, ఓ నూట పదహారు పావురాలు గాలిలో ఎగురవేయాలనుకోవడం...ఇంతే, దీని వెనుక పే...ద్ద సదుద్దేశం ఉండొచ్చు గాక, కాని, ఆ మీటింగులో అనుకున్నది ఇదే అచ్చం అలాగే.

తల ఎంత గోక్కున్నా వెంట్రుకలు ఊడడం మినహాయించి మరేమో జరగదని తొందర్లో గ్రహించి "ఆంధ్రా పౌల్ట్రీ ఫారమ్" వైపు తన తెల్లటి అంబాసిడర్ వేగంగా పోనిచ్చాడు. ఎందుకంటే ఖచ్చితంగా రెండు రోజులేవుంది నెహ్రూ జయంతికి.

రాజారాం సుందరం వైపు ఆశ్చర్యంగా చూసి, అంతా విన్నాక ఆనందంగా చెప్పాడు, "సార్ నా దగ్గర అరవై అయిదు పిట్టలున్నాయి. ఇవి తీసుకొస్తాను. మిగిలినవి వేరే ఎక్కడైనా చూసుకోండి" పియ్యే సుందరం పూర్తిగా విన లేదు.

"అన్నీ నువ్వే చూడు, అన్యాయం జరగనివ్వన్లేవోయ్" అని హామీ ఇచ్చి తాపీగా వెనుతిరిగాడు. కంగారు మొదలయింది. పియ్యే సుందరం హామీ గుర్తొచ్చి అది రాజ కీయ నాయకుని అసిస్టెంటు ఇచ్చిన హామీ అని మర్చిపోయి, ఆపసోపాలు పడి పావురాల సంఖ్య నూట పదహారు చేశాడు.

మరునాడు సాయంత్రం పియ్యే వచ్చాడు, కేజీతో ఇచ్చేస్తే జీపులో పెట్టేస్తానన్నాడు. చివు క్కుమంది రాజారావుకు "ఉదయం మీటింగు కు తెస్తానని" చెప్పి పంపేశాడు.

ఇండియన్ పంక్చువాలిటీగా ముఖ్యు లంతా రెండున్నర గంటలు మాత్రమే ఆల స్యంగా వచ్చి సభ ప్రారంభించారు. అంత సేపూ ఆ గులాబీలు అందుకోవడానికి, విన్యా సాలు చేసి చూపడానికి వచ్చిన చిన్నారులతో పాటు రాజారాం కూడా మండుటెండలో నిల్చున్నాడు.

ఆ పిల్లలు పడ్డ అవస్థ చూసిన రాజారావు చాలా బాధ పడ్డాడు. ఎందుకిలా పిల్లల దినం రోజే పిల్లకు ఇన్ని కష్టాలు పెట్ట డం? ఈ పిల్లలనని లాభం లేదు. ఇలాంటి సభలకు మరో ఏభై ఇప్పించండి" అని దీనంగా అడిగాడు.

పియ్యేసుందరం అయ్యగారి దగ్గర అరువు తెచ్చుకున్న వెలకట్టలేని ఓ చిరునవ్వు, రాజారాంపై విసిరి, భుజం తడిమి వెను తిరిగాడు.

రాజారాం ఘొల్లుమన్నాడు. మరి ఈ మాత్రం దానికి బంగారం లాటి పావురాలను పంపిన వాళ్ల అమ్మానాన్నలననాలి. ఇక్కడికి తీసుకొచ్చిన ఈ మేష్టార్లననాలి. ఉసూరుమని ఎండకు పట్టిన చెమట తుడుచుకుంటూ వేదిక మీదికి పావురాలు పంపించాడు.

నూట పదహారు పావురాలు ఎగురు వేశారు.

పావురం శాంతికి సందేశం. తెల్లని అంద మైన పావురాలు ఒకటికొకటిగా పది...ఇరవై... ఏభై...నూరు...నూట పదహారు... అన్ని గుంపు గా ఆకాశంలో హారంగా, శాంతి మణిహారం లాగా చూడ ముచ్చటగా....

రాజారాంతో పాటుగా అక్కడ కాస్త ఓపికతో నిల్చున్న పిల్లలంతా కళ్ళప్పగించి చూస్తున్నారు. అసహనాన్నంతా మర్చిపోయి, ఆ అందాన్ని ఆనందంగా ఆస్వాదించారు.

★ ★ ★

మరి మూడ్రోజులయ్యాక పియ్యే సుందరం అబాసిడర్ ఆంధ్రా పౌల్ట్రీ ముందు ఆగింది. జేబులో డబ్బుతీసి ఇచ్చాడు పియ్యే సుందరం, రాజారాం లెక్క పెట్టుకున్నాడు.

"అయ్యా ఇది పిట్టల అసల్దర, కాని, నేను తిరిగి తిరిగి సంపాయించాను, చాలా కష్టపడ్డాను, కష్టానికి కొంచెం లాభం కలిపి వెతికి వెతికి బాధించడం దేనికి? తిరిగి గాలిలో ఎగరెయ్యడం దేనికి, దీనికి బదులుగా ఓ పాతిక మంది అనాధల్ని ఆదుకుంటే నెహ్రూ ఎంత సంబరపడేవారో, లేదంటే కొంతమంది నిరుద్యోగులకు జీవనభృతి కల్పించినా....

తన జయంతి ఉత్సవాలు ఎలా జరుగు తున్నాయో చూద్దామని, కామెంటు విందామని వేచి ఉన్న నెహ్రూ ఆత్మ జరుగుతున్న తతంగాన్ని చూసి నివ్వెరపోయింది.

ఇంతలో వెనుక చప్పుడైంది.

వెనక్కి చూసిన ఇద్దరూ ఆశ్చర్యపోయారు. రాజారాం పావురాలన్నీ తిరిగి వచ్చేశాయి. "ఈ యెదవ మనుషులకన్నా మీరే నయ మర్రా" అని ఆప్యాయంగా మరి రెండు పిడి కిల్లు నూకలు ఎక్కువ వేశాడు. అంతేగాని, వాటిని వదలాలని కనీసం అనుకోలేదు. సగటు రాజారాం.

నెహ్రూ అంతరాత్మకు ఎక్కడో మాయని గాయమయింది. మనసు విరక్తి చెందిందేమో, రివ్వున ఆకాశంలో ఎగిరిపోయింది. బ్రతి కున్నంతకాలం! మరి భూమ్మీదకు రాదేమో!